క్లుప్తంగా

మూర్తికి గుర్రం జాషువా పురస్కారం



ఎంఆర్‌వీ మూర్తికి గుర్రం జాషువా పురస్కారం అందిస్తున్న నిర్వాహకులు

పెనుగొండ: పెనుగొండకు చెందిన ప్రముఖ కవి, కథా రచయిత ఎమ్మార్వీ సత్యనారాయణ మూర్తికి గుర్రం జాషువా పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా మంగళవారం పెనుగొండలో మూర్తి మాట్లాడుతూ దుగ్గిరాలలోని గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ ఆధ్వర్యంలో జాషువా 52వ వర్ధంతి సందర్భంగా సోమవారం రాత్రి తెనాలి కవిరాజు పార్కులోని సీనియర్ సిటిజన్స్ సమావేశ మందిరంలో గుర్రం జాషువా పురస్కారం అందజేసినట్లు తెలిపారు. గుర్రం జాషువా మనవడు డాక్టర్ బీఆర్ సుశీల్ కుమార్, అధికార భాషా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, తెలుగు లోగిలి సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనే అంకమ్మ రావు, కళా పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ పి యోహాన్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కే రాజకుమార్‌లు చేతుల మీదుగా పురస్కారం అందించి, సత్కరించినట్లు తెలిపారు. గుర్రం జాషువా పురస్కారం అందుకున్న మూర్తిని పలువురు అభినందించారు.

సిద్ధాంతి ప్రసాద్‌కి అవార్డు

పాలకొల్లు అర్బన్: శివదేవునిచిక్కాల గ్రామానికి చెందిన వైసీపీ నేత, సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు, ఆధ్యాత్మిక వేత్త ర్యాలి శివ రామకృష్ణప్రసాద్ (సిద్ధాంతి) డా.ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డుకి ఎంపికయ్యారు. ఈ నెల 27న విజయవాడలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. గ్రామ పెద్దలు సిద్ధాంతి ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతి విద్యార్థీ లక్ష్యం దిశగా కృషి చేయాలి

యలమంచిలి: ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం కలిగి ఉండాలని సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ చెప్పారు. కాజ తూర్పు గ్రామంలోని హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ అనంతరం హైస్కూల్ విద్యార్థులతో కొంత సమయం ముచ్చటించారు. లక్ష్యం లేని విద్య గమ్యం తెలియని ప్రయాణం లాంటిదన్నారు. కనుక ప్రతి ఒక్కరూ లక్ష్యం ఏర్పరచుకుని దాని సాధనకు సమయపాలన, క్రమశిక్షణ, నిరంతర కృషి, పట్టుదలతో కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల భవనాల స్లాబు దెబ్బతిని తరగతి గదుల్లో వర్షం కురుస్తుందని హెచ్‌ఎం మహ్మద్ లియాఖత్ ఆలీ సబ్ కలెక్టర్‌కు వివరించారు. రెండేళ్ల క్రితం మరమత్తులకు నిధులు వచ్చాయని, కోవిడ్ వల్ల పనులు చేయలేదన్నారు. పూర్తి స్థాయిలో కొత్త భవనాలు నిర్మించాలని ఆలీ సబ్ కలెక్టర్‌ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.

కనకాయలంక మాజీ సర్పంచ్ గోపాలరావు మృతి

యలమంచిలి: యలమంచిలి మండలం కనకాయలంక మాజీ సర్పంచ్ గుడిసె గోపాలరావు (67) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన 2001-06 మధ్య సర్పంచ్‌గా పనిచేశారు. ఆయన కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు ఒక దత్తత కుమారుడు ఉన్నారు. ఆయన మృతి పట్ల సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

దరఖాస్తు చేసిన 24 గంటల్లోనే రేషన్ కార్డు



రేషన్ కార్డు పొందిన పలివెల రామకృష్ణ, సత్యవతి దంపతులు

పాలకొల్లు అర్బన్: మండలంలోని వెలివెల గ్రామానికి చెందిన పలివెల రామకృష్ణ, సత్యవతి దంపతులు 25 ఏళ్ల నుంచి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. అక్కడ ఉపాధి అవకాశాలు లేక వారి స్వస్థలమైన పాలకొల్లు మండలం వెలివెల గ్రామానికి గత ఆదివారం వచ్చారు. వీరికి స్థానికంగా రేషన్‌కార్డు లేదు. దీంతో సోమవారం వెలివెల గ్రామ సచివాలయంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు అందజేశారు. 24 గంటలు గడవక ముందే ఈ దంపతులు రేషన్ కార్డు మంజూరైంది. ఈ రేషన్‌కార్డును మంగళవారం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, సర్పంచ్ కెల్లా సింహాచలం చేతుల మీదుగా అందుకున్నారు.

వృద్ధురాలికి ఆర్థిక సహాయం

పెనుమంట్ర: వారం రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు సత్యవరం గ్రామానికి చెందిన గెడ్డం సొదామిని అనే వృద్ధురాలి ఇల్లు కూలిపోయింది. ఆమెకు ప్రభుత్వం ఇచ్చే పింఛన్ తప్ప ఎటువంటి ఆధారంలేదు. వికలాంగుడైన కుమారుడు ఉన్నాడు. మంగళవారం జరిగిన గ్రామ సభలో అధికారులకు తమ గోడు వినిపించుకుంది. తక్షణమే స్పందించిన అధికారులు ఆమె ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సొసైటీ అధ్యక్షుడు నల్లమిల్లి ప్రభాకరరెడ్డి, రూ. 3 వేలను ఆర్థిక సహాయాన్ని సొదామినికి అందజేసారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు
- జోరువానలోనూ జగనన్న సురక్షకు అపూర్వ స్పందన



మొగల్తూరు : కేపీ పాలెం నార్త్‌లో ఏఎంసీ మాజీ చైర్మన్ భార్యకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు



పాలకొల్లు: వెలివెలలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి

నరసాపురం రూరల్: నరసాపురం మండలంలో ఇప్పటి వరకూ 22 సచివాలయాల పరిధిలో సుమారు 40వేల ధ్రువపత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం నరసాపురం మండలంలోని లక్ష్మణేశ్వరం1,2 సచివాలయాలతోపాటు పట్టణంలోని 20,21 వార్డులకు సంబంధించి పీచుపాలెం సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన వారందరికీ ధ్రువ పత్రాలు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామన్నారు. ఒక పక్క వర్షం కుస్తున్నప్పటికీ ఎటువంటి ఆటంకం లేకుండా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. అర్హులైన వారందరికీ ఆయన చేతుల మీదుగా వివిధ ధ్రువీకరణ పత్రాలు అందించారు. పట్టణంలోని పీచుపాలెం సచివాలయం పరిధిలో 11వందల కుటుంబాలకు 18 వందల ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమాల్లో ప్రసాదరాజు వెంట కనీస వేతనాల చైర్మన్ బర్రి లీలాశంకర్, వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, తిరుమాని రామకృష్ణంరాజు, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, సర్పంచ్ తిరుమాని వెంకట్రాజు, ఎంపీటీసీ కోలపర్తి రామకృష్ణ, కావలి నాని, మైలాబత్తుల శ్రీను, కడలి రాంబాబు, చినమిల్లి చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్ కె వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఫాజిల్, ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్, పశుసంవర్ధకశాఖ ఏడీ సుధాకర్, డిప్యూటీ తహసీల్దార్ నాగదేవి పాలొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు ఎంతో మేలు

పాలకొల్లు అర్బన్: జగనన్న సురక్షతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,399 జగనన్న సురక్షా శిబిరాల ద్వారా 78.09లక్షల మందికి ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారన్నారు. దీనివలన నవరత్నాల పథకాల ప్రయోజనం పొందడానికి మరింత సులభతరం అవుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల పేదల సంక్షేమ కోసం కృషి చేస్తున్నారన్నారు.

జగనన్న సురక్షలో 14వేల ధ్రువీకరణ పత్రాల అందజేత

మొగల్తూరు: జగనన్న సురక్ష కార్యక్రమంలో మండలంలోని 20 సచివాలయ పరిధిలో సుమారు 14,923 ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని జగన్నాథపురం, కేపీపాలెం నార్త్ సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పైసా ఖర్చు లేకుండా 11 రకాల ధ్రువపత్రాలను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జగన్నాథపురంలో 1056, కేపీ పాలెం నార్త్ సచివాలయ పరిధిలో 1,288 ధ్రువపత్రాలను దరఖాస్తుదారులకు అందించారు. కేపీ పాలెం నార్త్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల ధ్రువీకరణ పత్రాలను పైసా ఖర్చు లేకుండా అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత తీర ప్రాంత గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని అన్నారు. సర్పంచ్‌లు సరిపల్లి శ్రీలక్ష్మి హర్షిత, పులపర్తి సూర్యనారాయణ, కడలి సోంబాబు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు,కవురు సీతా మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు మంతెన పాండు, డీవీవీ సత్యనారాయణ, మండల పరిషత్ ప్రత్యేకాధికారి వి విజయలక్ష్మి, తహసీల్దార్ జి అనితాకుమారి, ఎంపీడీవో వి బాబ్జిరాజు, నాయకులు కర్రి ఏసుబాబు, అంద్రాజు చల్లారావు, సరిపల్లి సుబ్బరాజు, తోటకూర కృష్ణంరాజు, మోటుపల్లి రాంభాష్కరరావు, కొల్లాబత్తుల రవికుమార్, కందులపాటి ముత్యాలరావు, పైడి రత్నంరాజు, అల్లూరి రంగరాజు,తంగెళ్ళ భాస్కరరావు, కందులపాటి రాజేశ్వరరావు, డీటీ నరేష్, ఏవో రహీమ్, ఈవోపీఆర్డీ నవీన్ కిరణ్,ఏఈ ఫణీంద్ర పాల్గొన్నారు.

20,532 మందికి ధ్రువీకరణ పత్రాల పంపిణీ

పెనుమంట్ర: పెనుమంట్ర మండలంలోని 19 సచివాలయాల పరిధిలో ఈనెల 1 నుంచి 25 వతేదీ వరకు నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామసభలలో 20,532 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు జగనన్న సురక్ష గ్రామసభల టీం-1 లీడర్ వి పూర్ణబాబ్జి , టీం-2 లీడర్ డీవీఎస్ అశోక్‌వర్మ మంగళవారం తెలిపారు. ఈసభలలో స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుతో పాటు రాజమండ్రి రుడా ఛైర్ పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి, పెనుగొండ ఏఎంసీ ఛైర్ పర్సన్ వెలగల వెంకటరమణ, ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి(వాసు), జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ ధ్రువపత్రాలు అందజేసారని తెలిపారు.

నవరత్నాలతో ప్రతి కుటుంబానికీ ప్రయోజనం

పాలకొల్లు అర్బన్: ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలను అమలుచేశారని ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి అన్నారు. పాలకొల్లు మండలం వెలివెల గ్రామ సచివాలయ ఆవరణలో మంగళవారం జగనన్న సురక్ష ముగింపు కార్యక్రమంలో ఎంపీపీ కనకలక్ష్మి పాల్గొని లబ్దిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా 1,030 మంది లబ్దిదారులకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సర్పంచ్ కెల్లా సింహాచలం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, ఉపసర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గూడూరి నరసింహారావు, పార్టీ నాయకులు మన్నె కోటేశ్వరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు, ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మొల్లేటి సేవా కిషోర్ పాల్గొన్నారు.

బాధితుల సేవలో వలంటీర్



రెడ్‌జోన్‌లో ఉన్నవారికి కూరగాయలు అందజేస్తున్న వలంటీర్ రాజేష్ (ఫైల్)

మొగల్తూరు: కరోనా సమయంలో వలంటీర్లు అందించిన సేవలు ఎనలేనివి. కరోనా వ్యాప్తి చెందిన సమయంలో మొగల్తూరు పంచాయతీ నల్లంవారితోటలోకి ఎవరూ రాకుండా నలువైపు లా బారికేడ్లు ఏర్పాటు చేసి రెడ్‌జోన్‌గా ప్రకటించారు. ఆ సమయంలో ఆ ప్రాంతానికి చెందిన వలంటీర్ కాసాని రాజేష్ ప్రతిరోజూ బాధితుల ఇంటికి వెళ్లి కూరగాయలు, పండ్లు, నిత్యావసర సరుకులు అందించాడు. బాధితులకు అండగా నిలవడంతో పాటు వైద్య సిబ్బందితో కలిసి సేవలు అందించాడు. రోగులకు అవసరమైన మందులు వైద్య సిబ్బందితో కలిసి పంపిణీ చేయడంతో వలంటీరు సేవలను నేటికీ మరువకున్నామని స్థానికులు అంటున్నారు.

మంచి అలవాట్లతో ఉన్నత భవిష్యత్తు

పోడూరు: విద్యార్థులు చదువుతో పాటు మంచి అలవాట్లను కలిగి ఉండడం ద్వారా ఉన్నత భవిష్యత్తు పొందవచ్చని పండితవిల్లూరు జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం వీరవల్లి సత్యప్రియరామ్ అన్నారు. స్థానిక హైస్కూలులో మంగళవారం బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో హెచ్‌ఎం సత్యప్రియరామ్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి చక్కని క్రమశిక్షణ, తల్లి దండ్రులు, పెద్దల పట్ల గౌరవంతో నడుచుకోవాలన్నారు. మహిళాపోలీసు ఎస్.దేవి మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే తల్లి దండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ కారేపల్లి జయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ పి.మీనా, ఎంపీహెచ్‌ఏ జె.వేణుగోపాల్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

త్వరలో శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు



యలమంచిలి మండలం కాజ తూర్పు గ్రామంలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ

యలమంచిలి: శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరుచేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, త్వరలోనే అమలు చేస్తామని నరసాపురం సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ చెప్పారు. కాజ తూర్పు గ్రామంలో సర్పంచ్ పాలంకి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒకసారి కుల ధ్రువీకరణ పత్రం పొందితే మళ్లీ ఎప్పుడు కావాలన్నా ఆధార్ నంబర్‌తో వేలిముద్ర వేసి కొత్తది పొందవచ్చునన్నారు. మిషన్ వాత్సల్య పథకంలో తల్లిదండ్రులు లేని లేదా తల్లి, తండ్రిలో ఒకరు లేని అనాథ పిల్లలకు రూ.4 వేలు పింఛన్ ఇచ్చే పథకం త్వరలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలు పొందకుండా ఉంటే వారికి లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నట్లు వివరించారు. ముందుగా సర్పంచ్ పాలంకి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో జగనన్న కాలనీకి సేకరించిన స్థలం పల్లంగా ఉందన్నారు. ప్రత్యేక నిధులు మంజూరుచేసి స్థల పూడికకు సహకరించాలని కోరారు. దీనిపై సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం కాజ తూర్పు, ఊటాడ గ్రామాలకు చెందిన 2,398 మందికి ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ (బుజ్జి), మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ, కాజ పడమర సర్పంచ్ గుబ్బల వేణుగోపాలస్వామి వైఎస్సార్ సీపీ నాయకులు జవదాల సువర్ణరాజు, పాలంకి వెంకటేశ్వరరావు, కొప్పినీడి భాస్కరరావు, దూలం ధర్మారావు, చించినాడ జయశ్రీను, రాపాక నారాయణరావు, పినిశెట్టి నారాయణరావు, బెజవాడ త్రిమూర్తులు, కాజ శివ పేరనాయుడు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలి



సచివాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న జేసీ రామసుందర్‌రెడ్డి

పాలకొల్లు సెంట్రల్: ప్రభుత్వ సేవలను ప్రజలకు ఆలస్యం చేయకుండా పారదర్శకంగా అందించాలని ఆ సేవలు కూడా ప్రజలు సంతృప్తి చెందేలా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎస్ రామసుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 9వ సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టిక, సంక్షేమ పథకాల క్యాలెండర్, గడువులోపు ప్రజా సమస్యల పరిష్కారం నివేదిక వంటి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామసుందర్ రెడ్డి మాట్లాడుతూ వార్డులో ఏ సమస్య వచ్చినా సిబ్బంది తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ నెలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను సోషల్ ఆడిట్ చేశారా లేదా అని పరిశీలించారు. సంబంధిత అర్హుల జాబితాను ప్రతి నెలా సచివాలయంలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు అన్ని రకాల సేవలందించడంలో సచివాలయ వ్యవస్థ ఎంతో కీలకమని అన్నారు. సిబ్బంది ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ సచివాలయాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాత సంచుల కార్మికులను ఆదుకోవాలి



పాలకొల్లులో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేస్తున్న పాత సంచుల కార్మికులు

పాలకొల్లు అర్బన్: పాత సంచుల కార్మికుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు వైసీపీ కార్యాలయంలో మంగళవారం పాలకొల్లు పట్టణానికి చెందిన సుమారు 200 మంది కార్మికులు ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేసిన సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఆర్‌బీకే సెంటర్ల ద్వారా గోనె సంచులను రైతులకు అందజేయడం వల్ల అవి మిల్లర్ల నుంచి తిరిగి తమ వద్దకు మరమ్మతుల కోసం వచ్చేవన్నారు. సంచులకు సొమ్ములు ప్రభుత్వం మిల్లర్లకు అందజేస్తుందన్నారు. గత పంట కాలంలో సంచుల మరమ్మతులు తమ వద్దకు రాలేదన్నారు. దాళ్వా పంట సంచులు కూడా పాత సంచుల కార్మికుల వద్దకు రాలేదని దీనివల్ల ఉపాధి కోల్పోయామని కార్మికులు శ్రీనివాస్‌కి వివరించారు. పాత సంచుల కార్మికుల సంఘ నాయకులు కామన దుర్గారావు, మడగల వీరభద్రరావు, పెనుమజ్జి శ్రీనివాస్, కోరాడ ధర్మారావు, చంబాని ప్రసాద్, మడగల నాని, వైఎస్సార్ సీపీ నాయకులు గేదెల నరసింహారావు, లోపింటి చిరంజీవి, జమ్ము కాశి, మోర్త గిరీష్, బండి రమేష్ ఉన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్ష నేతలు



సురక్ష గ్రామసభలో సర్టిఫికెట్లు అందజేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: ఆచంట నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చూసి ఓర్వలేక కులమతాల మధ్య వైషమ్యాలు సృష్టించి అభివృద్ధి పనులు అడ్డుకుంటున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం కొయ్యేటిపాడు, సత్యవరం గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు కర్రి మునిరామకృష్ణారెడ్డి, చుక్కా అప్పారావు జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రంగనాథరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించడంతోపాటు వారికి అవసరమైన ధ్రువపత్రాలు ఉచితంగా అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో 1,592 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేసారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్ పర్సన్ వెలగల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, మాజీ మండల కన్వీనర్ కర్రి వేణుబాబు, జిల్లా కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, ఎంపీటీసీ గెడ్డం ఈశ్వరుడు, గ్రామ కమిటీల అధ్యక్షులు నల్లమిల్లి ప్రభాకరరెడ్డి, ఎంపీపీ సత్యనారాయణరెడ్డి, సొసైటీల అధ్యక్షులు తమనంపూడి కోదండరామారెడ్డి, దొంగ దుర్గా ప్రసాద్, గెడ్డం జయప్రద, టి పల్లారెడ్డి, వీరవల్లి స్వామి, పాలా శ్రీనివాస్, తహసీల్దార్ డీవీఎస్ అశోక్‌వర్మ పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు మెరుగైన సేవలు అందించాలి



కోడేరులో గోదావరి ఉధృతిని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ రామ్‌సుందర్ రెడ్డి

పెనుగొండ: ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను సచివాలయాల్లో పారదర్శకంగా మెరుగైన సేవలు అందించాలని జాయింటు కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆచంటలోని సచివాలయాలు-1, 2లో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. హాజరు పట్టిక, సంక్షేమ పథకాల క్యాలెండర్, ఇతర రిజిష్టర్లను పరిశీలించారు. ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి: గోదావరి ఉధృతికి పరివాహక గ్రామాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జేసీ ఆదేశించారు. మంగళవారం పెదమల్లం , కోడేరుల వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించారు. ఏటిగట్టు అనుమానం ఉన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సూచించారు. లంకగ్రామాల్లోని వివరాలు పూర్తిస్థాయిలో అధికారులు వద్ద ఉండాలన్నారు.

పర్యాటక కేంద్రాల అభివృద్ధికి చర్యలు

జిల్లాలోని పర్యాటక కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జాయింటు కలెక్టరు తెలిపారు. మంగళవారం ఆచంట మండలం పెదమల్లం పర్యాటక కేంద్రాన్ని, పర్యాటక భూములను పరిశీలించారు. పర్యాటక కేంద్రాలు అభివృద్ధి చెందితే యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. జిల్లాలో యువ టూరిజం క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యారుథల్లో పర్యాటకం, సంస్కృతి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పట్ల అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దారు ఎస్వీ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో జగన్నాథం పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

పాలకొల్లు అర్బన్: పేద విద్యార్థులను ఆదుకోవడానికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షుడు పెనుమాక రామమోహన్‌రావు అన్నారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పేద విద్యార్థులకు రూ.10వేలు విలువైన నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రావాడ సతీష్, కోశాధికారి ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ యిమ్మిడి రాజేష్, సభ్యులు చందక రాము, మద్దాల రాంప్రసాద్, మద్దాల వాసు, కానూరు ప్రభాకరరావు, పాతాబత్తుల సత్యనారాయణ, విద్యాకమిటీ చైర్మన్ నాగలక్ష్మి, హెచ్‌ఎం బాదంపూడి రాజు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'లో ఆచంట ముందంజ

మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: రాష్ట్రంలో గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష గ్రామ సభల నిర్వహణలో ఆచంట నియోజకవర్గం ముందంజలో ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం సత్యవరంలో ఆయన మాట్లాడారు. ఆచంట నియోజకవర్గంలో 64 సచివాలయాల్లో 15 రోజుల పాటు ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించామని, అందులో 52,589 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేసినట్లు ఆయన తెలిపారు. జూలై 1న ప్రారంభించిన సురక్ష గ్రామ సభలు మంగళవారంతో ముగిసాయని, ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఈసభలలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు మండల, గ్రామ సచివాలయస్థాయి అధికారులు పాల్గొన్నారని తెలిపారు. లబ్ధిదారుల వివరాలను వలంటీర్ల ద్వారా 10 రోజుల ముందే సేకరించి గ్రామ సభలలో ధ్రువీకరణ పత్రాలు అందజేశామన్నారు. ఆచంట నియోజకవర్గంలో 149 రోజుల పాటు గడపగడపకు వెళ్లి ప్రతీ రోజు 7,8 గంటలు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోగలిగామని అన్నారు. జగనన్న సురక్ష ద్వారా మిగిలిన సమస్యలను పరిష్కరించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆచంట నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా ఇది సాధ్యపడిందని పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, మండల మాజీ కన్వీనర్ కర్రి వేణుబాబు, సొసైటీ అధ్యక్షులు నల్లమిల్లి ప్రభాకరరెడ్డి, జిల్లా కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, యువజన నాయకుడు కీర్తి కనకయ్య పాల్గొన్నారు.

రిటైర్డ్ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి

నరసాపురం రూరల్: రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఆర్‌సీటీఏ) ఆధ్వర్యంలో రిటైర్డ్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పడిందని సంఘ అధ్యక్షుడు వి రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. నరసాపురం శ్రీవైఎన్ కళాశాలలో నిర్వహించిన ఆర్‌సీటీఏ సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ అధ్యాపకులు చర్చిల్ డానియేల్, బి విజయకుమార్, నందుల సీతారామారావు తదితరులు మాట్లాడుతూ ఈ అసోసియేషన్ తొలుత ఇద్దరు సభ్యులతో ప్రారంభమై నేడు 23మందికి చేరిందన్నారు. రాష్ట్రస్థాయిలో రిటైర్డ్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి ఆర్‌సీటీఏ చేస్తున్న కృషిని, చేస్తున్న కార్యాచరణ వివరించారు. ఏలూరు, భీమవరం, నరసాపురం ఆర్‌సీటీఏ యూనిట్ల నుండీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు హాజరయ్యారు.